నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 22 | సోమవారం, 22 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-






## దోచుకో.. దాచుకో! 3


### దండుపాళ్యం ముఠాకు రేవంత్ లీడర్

కాంగ్రెస్ హయాంలో మాఫియా శక్తుల రాజ్యం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాఫియా శక్తులు రాజ్యమేలుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం జరిగిన రాజేంద్ర నగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. దండుపాళ్యం ముఠాకు నాయకుడిలా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తుంటే.. ఆయన ఆధ్వర్యంలో 'దోచుకో.. దాచుకో' అన్నట్లుగా కాంగ్రెస్ మంత్రులంతా కలిసి మాఫియాలు, స్కామ్‌లు చేస్తున్నారని మండిపడ్డారు.

# 'మెట్రో' పై కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి మరో లేఖాస్త్రం




**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ,** మెట్రో ఫేజ్-2కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మరో లేఖాస్త్రం సంధించారు. మెట్రో ఫేజ్-2, ఐఆర్ఎఫ్‌సీ ఫైనాన్సింగ్‌కు సంబంధించిన అంశాలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ ఏర్పాటు చేయాలని సీఎం కిషన్ రెడ్డిని కోరారు. ఈమేరకు శనివారం సీఎం మరో లేఖ రాశారు. జూన్ 16న తాను రాసిన లేఖలో హైదరాబాద్ మెట్రో రైల్‌కు సంబంధించిన సమస్యలను ప్రస్తావించానని గుర్తుచేశారు. పెండింగ్ అంశాలకు త్వరితగతిన పరిష్కారం అవసరమని, అందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరినట్టు తెలిపారు. సోమ, మంగళవారాల్లో తాను ఢిల్లీలో ఉంటానని, ఆ సమయంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని కిషన్‌రెడ్డిని కోరారు. మెట్రో టేకోవర్, ఐఎఫ్ఆర్‌సీతో రుణ ఒప్పందాలు, మెట్రో ఫేజ్ 2 ప్రతిపాధనల ప్రతులను కూడా తాను తీసుకువస్తానని సవాల్ విసిరారు. సమావేశం ఏర్పాటు చేసి తనకు సమాచారం ఇవ్వాలని ఆయన కిషన్‌రెడ్డిని కోరారు.

# ఇసుక తవ్వకాల్లో మంత్రుల హస్తం

**దోపిడీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి : తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**

**హన్మకొండలో పార్టీ ఆఫీస్ ప్రారంభం.. మీడియా సమావేశం**


**వరంగల్ వాస్తవ తెలంగాణ,** సీతమ్మ సాగర్ బ్యాక్ వాటర్ ప్రాంతంలో పెద్దఎత్తున ఇసుక దోపిడీ చేస్తున్నారని, ముఖ్యమంత్రి ఆఫీస్ నుంచి వచ్చిన డైరెక్షన్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క ఈ దోపిడీని కొనసాగిస్తున్నారని టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. హనుమకొండలో ఆ పార్టీ జిల్లా కార్యాలయాన్ని శనివారం కవిత ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. సీతమ్మ సాగర్ బ్యాక్ వాటర్ నుంచి 70 కిలోమీటర్ల మేర ఇసుక దోపిడీ చేస్తున్నారని తెలిపారు. వేల కోట్ల రూపాయల ఇసుక దోపిడీపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలంగాణ వచ్చాక వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రై సిటీలకు ఒక్కటి కూడా చెప్పుకోదగ్గ విద్యా సంస్థ రాలేదని అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి కల్పన విషయంలో తెలంగాణకు ఏం మంచి జరగలేదన్నారు. జిల్లాల విభజనతో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అతిపెద్ద మున్సిపాలిటీకి కనీసం కమిషనర్ లేరని, కలెక్టర్‌కే




బాధ్యతలు అప్పగించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందుకు సాధించుకున్నా మన్న ప్రశ్న ఇప్పటికీ ప్రతి మేధావినీ వేధిస్తోందని, కొత్త రాజకీయ ప్రత్యామ్నాయం కావాలని కోరుకుం టున్నారని చెప్పారు.మిల్లర్లు రైతులను దోచుకుంటే.. మిల్లర్లను ఈ ప్రభుత్వం దోచుకుంటోం దని అన్నారు. 4500 ఓపీ ఉండే ఎంజీఎం ఆస్పత్రిలో గతంలో ముగ్గురు సూపరింటెండెంట్లను నియ మించి.. ఇప్పుడు ఒక్కరు కూడా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే 90 శాతం ఉద్యోగాలు కల్పించాలని కోరారు. జులై 2న ఉప్పల్ భగాయత్‌లో ఉద్యమకారులకు స్థలాల అంశంపై పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర రావు, నిశాంత్‌రావు, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, రాష్ట్ర పరిశీలకులు ఇస్మాయిల్, నాయకులు డేవిడ్, శ్రీశైలం, రవికుమార్, సోల్తీ కిషోర్, బోడ అనిల్ నాయక్, మల్లేష్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీ పథకాన్నిపున:ప్రారంభించాలి

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ,** రాష్ట్రంలో గొర్రెల పంపిణీ పథకాన్ని పున:ప్రారంభించాలని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు శనివారం హైదరాబాద్‌లో హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని కురుమలు, యాదవులు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కురుమల సభలు, సమావేశాలు, పేద విద్యార్థుల వసతిగృహం కోసం కోకాపేట్‌లో ఐదెకరాల భూమిని కేటాయించిందని గుర్తు చేశారు. రూ.ఏడు కోట్ల వ్యయంతో దొడ్డి కొమరయ్య ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించి కురుమ సంఘానికి అందించిందని చెప్పారు.అలాంటి భవనాన్ని ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయివేటుపరం చేసే ప్రయత్నాలు చేయడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆ భవనాన్ని అద్దెకు ఇవ్వడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కురుమల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గొర్రెల పంపిణీ పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కొత్త యూనిట్ల పంపిణీని నిలిపేసి వేలాది కురుమ కుటుంబాల ఆశలను అడ్డుకుందని చెప్పారు. ఎన్నికల సమయంలో కురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయ డంలో ఈ ప్రభు త్వం పూర్తిగా విఫలమైందన్నారు. కురుమల సంక్షే మానికి సంబంధించిన పథ కాలపై స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కురుమ పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య



ఆత్మగౌరవ భవనం-వసతిగృహాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని కోరారు. కురుమ, యాదవ సంఘాలతో చర్చలు జరిపి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. నిలిచిపోయిన గొర్రెల పంపిణీ పథకాన్ని పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. కురుమల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ చర్యనైనా బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందనీ, వారికి అండగా నిలుస్తుందని అన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత 3

- ఆరోగ్య రంగంలో దేశంలో గణనీయమైన పురోగతి : రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- హైటెక్ సిటీ యశోద ఆస్పత్రిలో "ఆరోగ్య పర్యావరణ సుస్థిరత"పై అంతర్జాతీయ సదస్సు

# నేడు నీట్ రీ-ఎగ్జామ్ నిర్వహణకు సర్వం సిద్ధం

**దేశవ్యాప్తంగా 22.79 లక్షల మంది దరఖాస్తు**

**రాష్ట్రంలో 199 పరీక్ష కేంద్రాలు, 73,084 మంది విద్యార్థులు**



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ,** వైద్య విద్య ప్రవేశాలకు నిర్వహించే నీట్ (యూజీ)-2026 రీ-ఎగ్జామ్ ఆదివారం జరగనుంది. ప్రశ్నాపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో రద్దు చేసిన గత పరీక్షకు బదులుగా జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) ఈ రీ-ఎగ్జామ్‌ను నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా 22.79 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్ష కోసం నమోదు చేసుకున్నారు. దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో 5,432 కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నారు. తెలంగాణ నుంచి 73,084 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మొత్తం 199 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాయి. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పెన్-అండ్-పేపర్ విధానంలో జరుగుతుంది. బయోమెట్రిక్ ధృవీకరణ, బహుళస్థాయి తనిఖీలు, కేంద్రాల పర్యవేక్షణ కోసం ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్నట్లు ఎన్‌టీఏ తెలిపింది. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, చెల్లుబాటు అయ్యే ఫొటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలి. పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలననీ, నిషేధిత వస్తువులను తీసుకురావద్దని పరీక్ష? నిర్వహణా సంస్థ ఎన్‌టీఏ హెచ్చరించింది. డ్రస్ కోడ్, ప్రవేశ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొంది. సోషల్ మీడియాలో ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ కీలు, ప్రత్యేక సేవల పేరుతో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అభ్యర్థులకు సూచించిం ది. అధికారిక సమాచారం కోసం ఎన్‌టీఏ వెబ్‌సైట్, ధృవీకరించిన వాట్సాప్ సేవలను ఉపయోగించుకోవాలని తెలిపింది. పరీక్ష నిర్వహణకు ముందు దేశవ్యాప్తంగా శనివారం మాక్‌డ్రిల్ నిర్వహించి కేంద్రాల సన్నద్ధతను పరిశీలించి నట్టు అధికారులు తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా పరీక్ష నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్‌టీఏ వెల్లడించింది.

# ఘనంగా ఏమ్. ఆర్. పి. ఎస్.నాయకుని వివాహవేడుకలు



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్** కంటోన్మెంట్ కూ చెందిన ఏమ్ ఆర్ పి ఎస్. శ్రీ ఈటీక శ్రీ కిషన్.శ్రీమతి గీత గార్ల పదేనిమీదవ వివాహవర్షకం ఘనంగా జరిగాయి.అనంతరం శ్రీకిషన్ మాట్లాడుతూ. అందరూ అత్మీయుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. వివిధ ప్రాంతల న్నుండి వచ్చిన అభిమానులు. నాయకులు శ్రీకిషన్ కూ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగనూర్ విశ్వనాథం. ఎస్ గోపినాథ్.ఎస్ శ్రీనివాస్. మహేందర్. డి. రఘు. ఏ. శ్రీకాంత్.మరియు ఈటిక హరి హారన్ పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ జంగమ మహేశ్వరుల వివాహ పరిచయ వేదిక ఘనంగా నిర్వహణ



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటవిశ్వ లింగాయత్ మ్యారేజ్ బ్యూరో, మలక్‌పేట్, హైదరాబాద్ ఆధ్వర్యంలో మలక్‌పేట్‌లోని శుభకరి ఏసీ ఫంక్షన్ హాల్‌లో వీరశైవ లింగాయత్/జంగమ మహేశ్వరుల వివాహ పరిచయ వేదిక ఈ రోజు ఎంతో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా బ్యూరో నిర్వాహకులు పసారం శ్రీనివాస్ మాట్లాడుతూ, గత 24 సంవత్సరాలుగా తమ మ్యారేజ్ బ్యూరో ద్వారా అనేక మంది వధూవరులకు వివాహాలు జరిపించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ సురేష్ షట్కార్ మాట్లాడుతూ, ఈ వివాహ వేదిక ద్వారా తమ కుటుంబంలో కూడా వివాహం జరగడం ఆనందంగా ఉందని తెలిపారు.అనంతరం పసారం శ్రీనివాస్ దంపతులను సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం తరపున ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా సమాజ పెద్దలు, రెవెన్యూ జిల్లా మాజీ అధ్యక్షులు శివప్రసాద్, జిల్లా సలహాదారులు అన్మిశెట్టి జయప్రకాష్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి శారద శివకుమార్, మీర్‌పేట్ సమాజ అధ్యక్షులు శరుణ్, శివశరణప్ప తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ స్టేషన్ పరిధిలో మహిళా అదృశ్యం



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నాగారం నివాసి పెంట శ్రీను తన భార్య రమాదేవి (33) కనిపించడం లేదని కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పెంట శ్రీనుకు సుమారు 15 సంవత్సరాల క్రితం రమాదేవితో వివాహం కాగా, వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత మూడు రోజుల క్రితం రమాదేవి ఎక్కువగా ఫోన్ ఉపయోగిస్తోందని ఆమెను భర్త మందలించినట్లు తెలిపాడు. అనంతరం కుటుంబ సభ్యులు హెచ్‌బి కాలనీలోని వసుంధర డిగ్రీ కాలేజీలో వాచ్‌మన్‌గా విధులు నిర్వహిస్తూ అక్కడే నివాసం ఉంటున్న అతని తల్లిదండ్రుల ఇంటికి 19-06-2026 తేదీన వెళ్లారు. 20-06-2026 తేదీన పెంట శ్రీను నాగారం కి వెళ్లగా, రమాదేవి హెచ్‌బి కాలనీలోనే ఉన్నది. అదే రోజు మధ్యాహ్నం సుమారు 2:45 గంటల సమయంలో ఇంట్లో కుటుంబ సభ్యులు తమ తమ పనుల్లో ఉండగా, రమాదేవి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. అనంతరం ఆమె కోసం చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల ఇళ్లు మరియు తెలిసిన ప్రదేశాల్లో గాలించినప్పటికీ ఎటువంటి సమాచారం లభించలేదు. ఆమె వద్ద ఎటువంటి సెల్‌ఫోన్ కూడా లేదని ఫిర్యాదుదారు తెలిపాడు. ఈ మేరకు కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం






**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్:-** యోగా సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందని హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి నాచారం మధుమోహన్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల పరిధిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కూచన్‌పల్లిలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి యోగా సాధన చేసిన ఆయన మాట్లాడుతూ..ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. విద్యార్థులు రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు వినోద్, ఉపాధ్యాయులు శివరాజ్, పంతంగి శ్రీనివాస్, త్యార్ల శ్రీనివాస్, ఎల్. మల్లారెడ్డి, శశికుమార్, శశికుమార్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో ఐదు కాలనీల సంయుక్త సమావేశం లో కోకుట్ల జీవన్ రెడ్డి..







**మేడ్చల్ జిల్లా వాస్తవ తెలంగాణ,** ఘట్కేసర్ సర్కిల్ నాగారం పరిధిలోని సంతోష్ నగర్ కాలనీలో ఐదు కాలనీల సంయుక్త సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో సూర్య నగర్, రామకృష్ణ నగర్, శ్రీరామ్ నగర్, సూర్య ఎన్‌క్లేవ్, సంతోష్ నగర్ కాలనీల నివాసితులు, కాలనీ అధ్యక్షులు మరియు ఆల్ కాలనీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో పార్కులు, ట్రాఫిక్ సమస్యలు, డ్రైనేజీ, రోడ్లు తదితర మౌలిక వసతుల సమస్యలపై నివాసితులు వినతి పత్రాలను అందజేశారు. కార్యక్రమానికి హాజరైన కౌకుట్ల జీవన్ రెడ్డి ప్రజలు తెలిపిన సమస్యలను ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలపై ట్రాఫిక్ సీఐ శివశంకర్ తో చర్చించి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొన్ని సమస్యలు రాబోయే రెండు రోజుల్లోనే పరిష్కారం కానున్నాయని భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో కౌకుట్ల జీవన్ రెడ్డి,వంగేటి పర్వత్ రెడ్డి, సాయినాథ్ గౌడ్, తివారి, వేణుగోపాల్,ప్రసాద్ రావు, రామ్ రెడ్డి , ఐదు కాలనీల అధ్యక్షులు, ఆల్ కాలనీస్ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక నివాసితులు పాల్గొన్నారు. కాలనీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించిన ప్రతి నివాసితుడికి, ఆల్ కాలనీస్ కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను సందర్శించిన పరమేశ్వర్ రెడ్డి







**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం బీరప్పగడ్డ డివిజన్ ప్రశాంత్ నగర్‌లోని సెయింట్ మార్ట్స్ హై స్కూల్‌లో కాంగ్రెస్ నాయకులు ఇర్షాద్ ఖాన్ ఆధ్వర్యంలో “' నినాదంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆదివారం జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి శిబిరాన్ని సందర్శించారు.

**పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...** “ప్రజల ఆరోగ్యమే పరమావధిగా, సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం” “ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఇర్షాద్ ఖాన్ గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను” “సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందాలన్నదే మా లక్ష్యం” “ఉప్పల్ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను” అని అన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు, దంత వైద్య పరీక్షలు, ఫిజియోథెరపీ, జనరల్ చెకప్, బీపీ, షుగర్, ఈ సి జీ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. వందలాది మంది ప్రజలు ఈ సేవలను వినియోగించుకున్నారు.

**“ఆరోగ్యమే మహాభాగ్యం” “సేవయే మా ధ్యేయం”** ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాఘపతి రెడ్డి , బజార్ జగన్ గౌడ్ , ఆకిటి ఆగం రెడ్డి,ఎం. రాజేష్,రఘు, మొయిన్, సందీప్ భూషణ్, కిరణ్, అంజయ్య, గరిక సుధాకర్, మక్దూమ్, అలీ, మొహ్సిన్, ఆసిఫ్, అన్వర్, పవన్, దత్తు, సంపత్, కిట్టు, ఆమిర్, అల్తాఫ్, యాకేష్, షాహిద్, బాబా, షేక్ ఫరూక్, మధు, శేఖర్ రెడ్డి, ముత్యం రెడ్డి, రవి, వాసు, వేణుగోపాల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత జయశంకర్ సార్ కు నివాళి

## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం.

## పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల. ఆంజనేయులు.



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్:-** తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయమని పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల.ఆంజనేయులు పేర్కొన్నారు.తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని మెదక్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బిఆర్ఎస్ శ్రేణులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు,మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సేవలు తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాలను ప్రజలకు వివరించి, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని బలంగా వినిపిస్తూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, నేడు దేశానికే ఆదర్శంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా, ధ్యాసగా జీవించిన జయశంకర్ సార్ పోరాటం, జీవితం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజల హక్కుల కోసం, “మన నీళ్లు -- మన నిధులు -- మన ఉద్యోగాలు” అనే నినాదంతో ఉద్యమాన్ని బలోపేతం చేసిన ప్రముఖుల్లో జయశంకర్ సార్ ముందువరుసలో నిలిచారని తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారితోతో కలిసి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కోకన్వీనర్ గడ్డమీది. క్రిష్ణ గౌడ్, కౌన్సిలర్ దీపక్ కుమార్, మాజీ కౌన్సిలర్ మాయ.మల్లేశం, నాయకులు ఏనుగుల రాజు, ఇస్మాయిల్, సునీల్,బబ్లు, రవి,వేణు తదితరులు పాల్గొన్నారు.



# దోచుకో.. దాచుకో

## దండుపాళ్యం ముఠాకు రేవంత్ లీడర్
## కాంగ్రెస్ హయాంలో మాఫియా శక్తుల రాజ్యం
## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాఫియా శక్తులు రాజ్యమేలుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఆదివారం జరిగిన రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దండుపాళ్యం ముఠాకు నాయకుడిలా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తుంటే.. ఆయన ఆధ్వర్యంలో 'దోచుకో.. దాచుకో'అన్నట్లుగా కాంగ్రెస్ మంత్రులంతా కలిసి మాఫియాలు, స్కామ్‌లు చేస్తున్నారని మండిపడ్డారు. అర్జున్ రెడ్డి సినిమా సూపర్ హిట్ అయితే.. ఇప్పుడు వచ్చిన సినిమా రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాప్. ఫస్ట్ హాఫ్, ఇంటర్వెల్ అయిపోగానే ఎప్పుడు పోతడు రా ఈయన అని అందరూ తల పట్టుకొని కూర్చున్నరు. ఒక సినిమా ఫెయిల్ అయితే ప్రొడ్యూసర్లకి నష్టం వస్తుంది.. కానీ ఈ రేవంత్ రెడ్డి అనే సినిమా వల్ల 4 కోట్ల తెలంగాణ ప్రజలకు నష్టం వస్తుందన్నారు. నాడు కేసీఆర్ హయాంలో అంతర్జాతీయ కంపెనీలకు కేరాఫ్ అడ్రస్‌గా, సూపర్ స్టార్ రజనీకాంత్ గారే చూసి అబ్బురపడేలా ఉన్న హైదరాబాద్.. నేడు కాంగ్రెస్ 420 పాలనలో కుదేలైంది! మూసీ, హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలుస్తూ.. నగరంలో శాంతిభద్రతలను గాల్లోకి దీపాల్లా మారుస్తూ వీరు చేస్తున్న దుర్మార్గాన్ని ప్రజలంతా గమనిస్తున్నారు అని అన్నారు. శంషాబాద్ నుంచి ఒక వ్యక్తి నాకు పెళ్లి కార్డు ఇచ్చేందుకు వచ్చాడు. మా తాతల నాటి భూమిని నిషేధిత జాబితాలో పెట్టి, ఇదేంటి అని రాజకీయ నాయకులను అడిగితే ఎకరానికి కోటి రూపాయలు ఇస్తే నిషేధిత జాబితా నుంచి తీసేస్తామని చెప్తున్నారని తన బాధ చెప్పుకున్నాడని కేటీఆర్ తెలిపారు. రెండేళ్లు నా భూమిని ఎలాగైనా కాపాడుకుంటాను, మీరు వచ్చాక వాళ్ల భరతం పట్టాలి సార్ అని అతను నా దగ్గర వాపోయాడని చెప్పుకొచ్చారు. వాస్తవ తెలంగాణ,

### జయశంకర్‌కు నివాళి

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి జయశంకర్ చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, సురభి వాణీదేవి, మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అంజయ్య యాదవ్, రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం ప్రతి గింజా కొనాల్సిందే!

**కేంద్రాన్ని సాకుగా చూపితే ఊరుకోం.**
**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి**




**వాస్తవ తెలంగాణ,న్యూస్ మెదక్ టౌన్:–** ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని, కేంద్ర ప్రభుత్వాన్ని సాకుగా చూపి బాధ్యతల నుంచి తప్పించుకోవాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి హెచ్చరించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడారు. గత రెండేళ్లుగా ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి పూర్తిగా చేతులెత్తివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు అన్యాయం జరిగితే ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపజేసేలా ఆందోళనలు చేపడతామని, ప్రతి గింజ కొనుగోలు అయ్యే వరకు రైతాంగానికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వ మెడలు వంచి ధాన్యం కొనుగోలు చేయించేలా పోరాడతామని హెచ్చరించారు. ఎన్నికల ముందు రైతుబంధు సాయాన్ని ఎకరాకు రూ. 12 వేలకు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేంద్రం కొనకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యం కొనాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు కేంద్రాన్ని సాకుగా చూపడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. సన్నధాన్యానికి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించి రైతులను మోసం చేశారని విమర్శించారు. కొన్ని రకాల వరి ధాన్యాలనే పండించాలని సూచించడం రైతులకు నష్టం కలిగించే చర్య అని, తక్కువ దిగుబడి వచ్చే రకాల వైపు రైతులను మళ్లించడం ద్వారా కొనుగోలు భారం తగ్గించుకోవాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, కాళేశ్వరం వంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమంపై దృష్టి సారించి తన వైఖరిని మార్చుకోవాలని, లేకపోతే రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని తిరుపతిరెడ్డి హెచ్చరించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**మియాపూర్: వాస్తవ తెలంగాణ,** ఆరోగ్య పర్యావరణ సుస్థిరత, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద ఆస్పత్రిలో శనివారం ''ఆరోగ్య పర్యావరణ సుస్థిరత''పై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ హాజరై ప్రసంగించారు. గాలి కలుషితమైతే మన ఆరోగ్యానికి హాని జరగడమే కాకుండా, ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు, వృద్ధులు, పిల్లలు ఎక్కువగా ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. వరదలు లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ఆరోగ్య సేవలపై అదనపు ఒత్తిడి పెరుగుతుందని చెప్పారు. అందువల్ల వాతావరణ మార్పు అనేది పర్యావరణా నికి సంబంధిం చిన విషయం మాత్రమే కాదు, అది మన ఆరోగ్యానికి సంబంధించినది కూడా అని అర్థం చేసుకోవాలన్నారు. కొన్నేండ్లుగా ఆరోగ్య రంగంలో భారతదేశం గణనీయమైన పురోగతిని సాధించిం దన్నారు. ఆయుష్మాన్ భారత్, డిజిటల్ హెల్త్ సర్వీసెస్, వ్యాక్సినేషన్ క్యాంపెయిన్‌లు, ఆరోగ్య సౌకర్యాల విస్తరణతో కోట్లాది మందికి ప్రయోజనం చేకూర్చాయని చెప్పారు. ఐఆర్‌డీఏఐ చైర్మెన్ అజయ్ సేథ్ మాట్లాడుతూ.. ఆరోగ్య సేవలు, వైద్య విద్య, సాంకేతికత, లైఫ్ సైన్సెస్ రంగాల్లో తెలంగాణ దేశంలోనే ప్రముఖ స్థానాన్ని అందుకుందన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నేడు దేశంలోని ప్రధాన ఆరోగ్య కేంద్రాలలో ఒకటిగా నిలిచిందన్నారు. హైదరాబాద్ లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిం చడం సంతోషంగా ఉందన్నారు. పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ సంజయ్ జోద్వాయ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ఆరోగ్య సంస్థలు ముఖ్యమైన పాత్ర వహిస్తాయని తెలిపారు. శక్తిని ఆదా చేయడం, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, వనరులను తెలివిగా ఉపయోగించడం, ఈ దశలన్నీ ఆరోగ్యకరమైన, మెరుగైన భవిష్యత్‌ను తీర్చిదిద్దే అవకాశం ఉందన్నారు. యశోద ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.సురేందర్ రావు మాట్లాడుతూ.. మన పర్యావరణం సురక్షితంగా ఉన్నప్పుడే అభివృద్ధి కల నెరవేరుతుందని, ఆరోగ్యం, పర్యావరణం ప్రత్యేక అంశాలు కావని, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కూడా సృష్టించుకోవాలని సూచించారు. ఈ అంతర్జాతీయ సదస్సులో జరిగే చర్చలు భారతదేశ ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టంగా, స్థిరంగా భవిష్యత్‌కు సిద్ధంగా ఉంచడంలో సహాయపడతాయని ఆశించారు. అలెగ్జాండర్ థామస్ మాట్లాడుతూ.. ఈ సదస్సు వల్ల దేశ ఆరోగ్య




రంగంలో సానుకూల మార్పులు వస్తాయని, ప్రతి రాష్ట్రంలోనూ ఇలాంటి ప్రత్యేక సదస్సులు నిర్వహించి సమాజంలో మార్పు తేవడానికి ప్రయత్నం చెయ్యాలని కోరారు.

ఈ సదస్సులో డాక్టర్ మంతా రమేష్, డాక్టర్ రజని, డాక్టర్ రాజీవ్, డాక్టర్ అశ్విన్ , డాక్టర్ కీర్తన, డాక్టర్ ఆకాష్, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ నోర్లీ గ్రేస్, శాంతి భట్టాచార్య, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ ఎమిలీ, డాక్టర్ నిక్ థార్ప్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## ఆరోగ్యవంతమైన వృద్ధాప్యానికి యోగా సాధన అవసరం: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి:- యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మెదక్ పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు."ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం కోసం యోగ" అనే థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని అన్నారు. శరీరం, మనసు, ఆత్మను ఏకం చేసి ఏకాగ్రతను పెంపొందించే శక్తి యోగాకే ఉందన్నారు. యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, ఆరోగ్యకరమైన జీవన విధానమని పేర్కొన్నారు. వయో, లింగ భేదం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.విశిష్ట యోగ గురువు ఆకుల రవి ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రతిమా సింగ్, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, ఆర్డీవో రమాదేవి తదితరులు యోగా ఆసనాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భూక్య జ్ఞానేశ్వర్ , డిసిహెచ్ఎస్ డాక్టర్ శివదయాల్ , ఆయుష్ విభాగం మోహన్ రెడ్డి , జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, విశిష్ట యోగ ఇన్స్ట్రక్టర్ దేవేందర్ రెడ్డి,పిడి ఆనందం , నరసింహులు, కొండల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, మండల అధికారులు , వైద్య సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళాలు,స్వచ్ఛంద సంస్థలు, యోగా సాధకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## కీసర సెరినిటి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు.





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని కీసర సెరినిటి పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఘనంగా యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు యోగా యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్య పరిరక్షణలో దాని పాత్ర గురించి పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ జోనో వివరించారు.యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణ పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం పాఠశాల పీ.ఈ.టి. ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ యోగా ఆసనాలను అభ్యసించి తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగా పట్ల తమ ఆసక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ జోనో, ప్రిన్సిపాల్ మధుసూదన్, అడ్మినిస్ట్రేటర్ సునీల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన పెంపొందించిందని నిర్వాహకులు తెలిపారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794